బీఆర్ఎస్ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

భైంసా, మే, 27 : బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యులు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతో మంత్రులు, నాయకులు ప్రజల్లో తిరగలేకపోతున్నారని, అందుకే ప్రతి పక్ష నాయకులను అరెస్టు చేస్తున్నారని తెలిపారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన వ్యక్తిపై కేసు

ఎదులాపురం, మే 27 : ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ బీ సునీల్ కుమార్ తెలిపారు. కొన్ని నెలల కిందట అబ్దుల్ అజీజ్‌ను కొడుకులిద్దరికీ కాంట్రాక్టు బేసిక్‌లో ఎమ్మార్వో ఆఫీస్, సిటీ యూనియన్ బ్యాంకుల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి ఖానాపూర్‌కు చెందిన జావిద్ ఖాన్ నమ్మించాడు. ఉద్యోగాలు వస్తాయని నమ్మిన అజీజ్ ఒక్కొక్కరికీ రూ.2 లక్షలు చొప్పున రూ.4 లక్షలు ఇచ్చాడు. అనంతరం ఉద్యోగాలు పెట్టివ్వకపోవడంతో అజీజ్ డబ్బులు తిరిగి ఇవ్వాలని జావిద్ ఖాన్‌ను కోరాడు. డబ్బులడిగితే చంపేస్తానని జావిద్ ఖాన్ బెదిరిందిపులకు పాల్పడ్డాడు. ఈ మేరకు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన అజీజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ తెలిపారు.

జొన్న కొనుగోళ్లకు నేడే ఆఖరు

కుభీర్, మే 27 : కుభీర్‌లో కొనసాగుతున్న జొన్న కొనుగోళ్లు బుధవారంతో ముగియనున్నట్లు మార్క్‌ఫెడ్ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ రేకుల గంగాచరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం బుధవారం చివరి రోజు మాత్రమే తూకం వేసి కేంద్రాన్ని మూసివేస్తున్నట్లు తెలిపారు. టోకెన్లు పొందిన రైతులు చివరి రోజును సద్వినియోగం చేసుకుని తమతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మోసం చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

నిర్మల్ చైన్‌గేట్, మే 27: దుబాయిలో హౌస్ కీపింగ్ పని ఇప్పిస్తానని ఓ వ్యక్తి రూ.63 వేలు తీసుకుని వేరే పని ఇప్పించి మోసం చేశాడని అతడిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నిర్మ ల్ పట్టణం కురన్నపేట్‌కు చెందిన ఆకారపు శివశంకర్ నిర్మల్ ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. నిర్మల్‌కు చెందిన ఏజంట్ గోవర్ధన్ త న వద్ద నుంచి రూ.63 వేలు తీసుకుని దుబాయిలో హౌస్ కీ పింగ్ పని ఇప్పిస్తానని చెప్పి అక్కడ వేరే పని ఇప్పించాడని పే ర్కొన్నాడు. అక్కడ ఆ పని కష్టంగా ఉండడంతో పనిచేయలేని పరిస్థితిలో తన భార్య రూ.లక్ష అప్పు తీసుకుని పంపిస్తే ఇండియాకు తిరిగి వచ్చినట్లు తెలిపారు. తాను ఆర్థికంగా నష్టపోయానని, మోసం చేసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PASSPORT LOST

నేను మూజిబుర్ రహెమాన్ తండ్రి ఉబెదూర్ రహెమాన్, ని|| ఇ.నెం.7-15, మోమిన్‌పుర, ఉట్నూర్ గ్రామము, ఉట్నూర్ మండలం, జి|| ఆదిలాబాద్. తెలంగాణ, నా యొక్క పాస్‌పోర్ట్ నెం.N4815954 తేది: 02.05.2025 రోజున ఉట్నూర్ నుండి ఆదిలాబాద్‌కు బస్సులో ప్రయాణిస్తుండగా ఎక్కడో పడిపోయినది. దొరికినవారు సంప్రదించవలసిన ఫోన్ నెం. 94418 69338

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, తుపాకులు: 91827 77679

కార్మిక: 91827 77671, 91827 77677

మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకుల

ముందస్తు అరెస్టు

రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముట్టడికి 'చలో హైదరాబాద్'కు పిలుపునివ్వగా జిల్లాలో మాజీ సర్పంచ్‌లను సోమవారం అర్ధరాత్రి నుంచే పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అలాగే నిర్మల్ జిల్లాలో మంత్రి సీతక్క పర్యటన నేపథ్యంలో హామీలపై నిలదీస్తారని, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.

కుంటాల : పోలీస్‌స్టేషన్‌లో కుంటాల, లోకేశ్వరం బీఆర్ఎస్ నాయకులు

లక్ష్మణచాంద : పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్‌లు

లోకేశ్వరం : పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

ఖానాపూర్ రూరల్: స్టేషన్‌లో బీఆర్ఎస్ మాజీ సర్పంచులు

ఖానాపూర్ రూరల్, మే 26: శ్రమించి సాధించుకున్న తెలంగాణలో సమస్యల పరిష్కారం కోసం ఎక్కడివరకైనా పోరాడుతామని బీఆర్ఎస్ మాజీ సర్పంచులు పార్శపు శ్రీనివాస్, కోడారి గోపాల్, అడిదెల మహేందర్ పేర్కొన్నారు. అర్ధరాత్రి 12 గంటలకు బీఆర్ఎస్ మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అరాచకాలకు పాల్పడుతూ ఇళ్లలో నుంచి సర్పంచులను అరెస్టు చేసి తీసుకురావడంపై ప్రభుత్వ తీరుపై వారు మండిపడ్డారు. తమ బిల్లులను పూర్తిగా చెల్లించి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఓట్లు గ్రామాల్లో అడుక్కునే పరిస్థితి కూడా ఉండదని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో మాసాయిపేట, దిల్దార్‌నగర్, చిన్నబెల్లాల్, అంబారిపేట, పాండ్వాపూర్ సర్పంచులు మెలుగూరి రాముగౌడ్, బద్దనపెల్లి విజయ-స్టీఫెన్, శ్రీకాంత్‌యాదవ్, కొప్పుల లక్ష్మీ-లచ్చన్న, పిన్నం మల్లవ్వ-మల్లేశ్, తదితరులున్నారు.

లక్ష్మణచాంద, మే 27 : మండలంలోని మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కొరిపెల్లి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ, తమ నిరసనను తెలపకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించి మాజీ సర్పంచ్‌లను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సురకంటి ముత్యం రెడ్డి, జీవన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బుర్రి భూమేశ్, రాందెడ్డి తదితరులున్నారు.

లోకేశ్వరం, మే, 27 : లోకేశ్వరం మండలంలో మంత్రి సీతక్క పర్యటన నేపథ్యంలో మండల బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వడ్ల కొనుగోలులో జాప్యం, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో అర్లీ వంతెన మంజూరైనా ఇప్పటి వరకు పనులను ప్రారంభించలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తే అరెస్టులు చేయిస్తున్నారని ముఖ్యమంత్రిపై మండిపడ్డారు. ఇక్కడ మండలాధ్యక్షుడు కరిపే శ్యాంసుందర్, ఎస్సీసెల్ అధ్యక్షుడు దిగంబర్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు గంగాధర్, అనిల్ ఉన్నారు.

భైంసా, మే, 27 : నిర్మల్ జిల్లా మంత్రి సీతక్క లోకేశ్వరం మండలానికి రానున్న సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యుడు విలాస్ గాదేవార్, పడకంటి రమాదేవితోపాటు పలువురు నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఇది ప్రశ్నించే హక్కును అణచివేసే ప్రయత్నంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. అంతేగాకుండా ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇక్కడ నిమ్మ సురేశ్, దద్దే కపిల్, దద్దే మహిపాల్, దద్దే సుకెందర్, అమీర్, భీమేశ్, తదితరులున్నారు.

కుంటాల, మే, 27 : మంగళవారం లోకేశ్వరం మండలంలో జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క పర్యటన దృష్ట్యా కుంటాల, లోకేశ్వరం మండలాల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు కుంటాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోల్లు సక్రమంగా చేయలేక రాష్ట్రంలో మంత్రులు తిరగలేకపోతున్నారని, మంత్రులను ఎక్కడికక్కడే రైతులు, బీఆర్ఎస్ పార్టీ అడ్డుకుంటుందని నాయకులన్నారు. నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులను అరెస్టు చేయడం అప్రజా స్వామికమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల కన్వీనర్లు పడకంటి దత్తు, కరిపే శ్యాంసుందర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ధశరథ్ పెంటవార్, అనిల్, బండి ప్రశాంత్, రజనీకాంత్, మాజీ సర్పంచ్ దిగంబర్, సాయిలు, సందీప్, గంగాధర్, వంశీకృష్ణ, శ్రీనివాస రావు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ముథోల్, మే, 27 : లోకేశ్వరం, ముథోల్ మండలంలోని బ్రహ్మణ్‌గావ్ గ్రామంలో మంగళవారం మంత్రి సీతక్క పర్యటన నేపథ్యంలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ముథోల్ బీఆర్ఎస్, బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తరోడా మాజీ ఎంపీటీసీ గంగాధర్, శంకర్, బీజేపీ మండలాధ్యక్షుడు కోరి పోతన్న, బీఆర్ఎస్ నాయకులు, తదితరులున్నారు.

చెక్‌పోస్టుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

- ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

లక్ష్మీపూర్ చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తలమడుగు, మే 27 : చెక్‌పోస్టుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, బక్రీద్ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 8 చెక్‌పోస్టులను నిర్వహిస్తున్నట్లు ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. మంగళవారం మండలంలోని లక్ష్మీపూర్ చెక్‌పోస్టును ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మికంగా పరిశీలించారు. బక్రీద్ సందర్భంగా జిల్లాలోకి అక్రమంగా అనుమతులు లేకుండా ఎలాంటి పశువుల రవాణా జరగకుండా వివిధ శాఖల సమన్వయంతో చెక్ పోస్టులను 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించాలని సూచించారు. అనంతరం తలమడుగు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ పరిసరాలు, వాహనాలను పరిశీలించారు. ఎస్ఐ డీ రాధికకు పలు సూచనలు చేశారు. పతి ఒక్క సిబ్బందికి గ్రామాలను కేటాయించి విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. ప్రతిరోజు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ డీ రాధిక, ఏఎస్ఐ ఎన్ లక్ష్మణ్, తలమడుగు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

నిర్మల్ చైన్‌గేట్, మే 27: భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం రానున్న నాలుగు రోజులు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు నదులు, వాగుల వద్దకు వెళ్లకుండాఉండాలని పేర్కొన్నారు. విద్యుత్తు తీగలు తెగినట్లయితే లేదా ఇతర ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినపుడు వెంటనే సంబంధిత విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవరాల కోసం జిల్లా కంట్రోల్ రూం నంబర్ 6305646600 ను సంప్రదించాలని సూచించారు. రైతులు తమ పంటలను సురక్షితంగా ఉంచేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వర్షాలు అధికంగా కురిసే ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీ, వ్యవసాయ శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

విద్యుత్ సమస్యలపై కంట్రోల్ రూం

ఎదులాపురం, మే 27 : వర్షాకాలంలో విద్యుత్ సమస్యల పరిష్కారినికి జిల్లా సర్కిల్ కార్యాలయంలో కంట్రోల్‌రూమ్‌ను ఏర్పాటు చేశామని చీఫ్ ఇంజినీర్ కన్‌స్ట్రక్షన్, ఇన్‌చార్జి ఎస్ఈ జేఆర్ చౌహాన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వర్షాకాలం మొదలైనందున ఎక్కడైనా పోల్స్ పడిపోయినా, వైర్లు ఎక్కడైనా తెగిపడినా, ఇంకా ఏదైనా పవర్ సప్లైకి సంబంధించి ఏదైనా అత్యవసరాలు ఉన్నా కంట్రోల్ రూం 9440811700కు కాల్ చేయాలన్నారు. రైతులు పొలాల్లో ఈ వర్షాకాలంలో ఎక్కడైనా ఏదైనా వైర్లు తెగిపడిన, ఏదైనా సమస్యలున్నా వెంటనే సిబ్బందికి తెలియజేలన్నారు. వినియోగదారులు ఎలాంటి సమస్యలున్నా 1912కి కాల్ చేయాలన్నారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

నిర్మల్‌లో సగటున 5.7 మిల్లీమీటర్ల వర్షపాతం

నిర్మల్ అర్బన్, మే 27 : నిర్మల్ జిల్లాలో గడిచిన 24 గంటల్లో సగటున 5.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. జిల్లాలో అత్యధికంగా పెంబి మండలంలో 31.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. భైంసాలో 1.8, నర్సాపూర్ జీ 14.6, లోకేశ్వరం 2.0, దిలావర్‌పూర్ 22.4, సారంగాపూర్ 11.2, నిర్మల్ 12.2, నిర్మల్ రూరల్ 5.8, మామడ 6.0, జిల్లా వ్యాప్తంగా 107.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

బాసర అమ్మవారి హుండీ లెక్కింపు

బాసర, మే 27 : బాసర సరస్వతీ అమ్మవారి ఆలయ హుండీని మంగళవారం లెక్కించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు 60 రోజులుగా సమర్పించిన కానుకలని పేర్కొన్నారు. నగదు రూ.77,77,746, మిశ్రమ బంగారం 126 గ్రాములు, మిశ్రమ వెండి 3కిలోల 440గ్రాములు, విదేశీ కరెన్సీ 17నోట్లు సమకూరినట్లుగా వారు తెలిపారు. ఇక్కడ ఈవో సుధాకర్‌రెడ్డి, పర్యవేక్షకుడు శివరాజ్, సిబ్బంది ఉన్నారు.

'గత పద్ధతిలోనే లైసెన్స్‌లు ఇవ్వాలి'

దస్తురాబాద్,మే 27 : గతంలో ఇచ్చిన విధంగానే లైసెన్స్‌లు ఇవ్వాలని రాంపూర్ గ్రామ మత్స్యకారులు అధికారులను డిమాండ్ చేశారు. మండలంలోని భూత్కూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులోని గోదావరి వద్ద ఏడీ రాజనర్సయ్య తీరుపై రాంపూర్ గ్రామ మత్స్యకారులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2016 లో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల అనంతరం రాంపూర్ మత్స్యశాఖ సంఘం ఏర్పాటు అయిందని తెలిపారు. మత్స్యశాఖ అధికారులు 3 సార్లు నోటీసులు పంపించారు అని, తాము 3 సార్లు తీర్మానం చేసి పంపినట్లు వారు తెలిపారు. మాకు లైసెన్స్‌లు ఇవ్వటానికి మత్స్యశాఖ అధికారులు 8 నెలలు తిప్పించుకున్నారని వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తీరా తమ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకొనివెళ్లామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 26న నిర్మల్ జిల్లా గోదావరిలో చేపలు పట్టుకోవాలని లైసెన్స్‌లను మంజూరు చేశారని పేర్కొన్నారు. కానీ మాకు పాత పద్ధతిలోనే లైసెన్స్‌లు ఇవ్వాలని పట్టు పట్టిన ఏటీ రాజ నర్సయ్య కక్ష సాధింపుతో కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి, నిర్మల్ జిల్లా గోదావరిలో చేపలు పట్టుకోవాలని లైసెన్స్‌లను అందజేసినట్లు తెలిపారు. మళ్లీ రెండు గ్రామాల మత్స్యకారుల మధ్య గొడవలు జరిగేలా లైసెన్స్‌లను జారీ చేసినట్లు ఆరోపించారు. కక్ష సాధింపులో వ్యవహరిస్తున్న ఏడీపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా అంతకు ముందు చేపలు పట్టేందుకు రక్షణ కల్పించాలని వేరు వేరుగా తహసీల్దార్‌కి,ఎస్పీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ మత్స్యకారులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధిలో హెచ్ఎంలు కీలకం

నిర్మల్ అర్బన్, మే 27 : ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయులు ఎంతో కీలకమని జిల్లా విద్యాధికారి రామారావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలలో చివరి విడుత ఉపాధ్యాయ శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఇక్కడ ఏఎంవో నర్సయ్య, సీఎంవో ప్రవీణ్, రీసెర్చ్ ఉపాధ్యాయులు పరమేశ్వర్, రాజశేఖర్, విజయ్ కుమార్ తదితరులున్నారు.

టిఫిన్ చేసి వచ్చేలోగా బైక్ మాయం

ఎదులాపురం, మే 27 : ఇంట్లోకి వెళ్లి టిఫిన్ చేసి వచ్చే లోగా పార్కింగ్ చేసిన బైక్ మాయమైందని సీఐ బీ సునీల్ కుమార్ తెలిపారు. రవీంద్రనగర్‌కు చెందిన దార్ల అశోక్ మంగళవారం ఉదయం 10 గంటలకు ఇంటి ఎదుట టీఎస్ 01ఈఏ 0239 బైక్‌ను పార్కింగ్ చేసి ఇంట్లో వెళ్లి టిఫిన్ చేసి 11 గంటలకు వచ్చేలోపు బైక్ కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినా బైక్ కనిపించలేదు. దీంతో వన్ టౌన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ పేర్కొన్నారు.

మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

సోన్, మే 27 : సోన్ మండల కేంద్రానికి చెందిన యువకుడు గోలి సుదర్శన్ (31) మద్యానికి బానిసై మంగళవారం ఉదయం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సోన్ ఎస్ఐ కే గోపి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, సుదర్శన్ గతంలో గల్ఫ్ దేశానికి వెళ్లి వచ్చాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసై తన ఇంట్లో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

ఇంద్రవెల్లి, మే27: మార్కెట్‌లో వ్యాపారులు, దళారులు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జుపటేల్ అన్నారు. మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ గ్రామంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేతలు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో నకిలీ విత్తనాలు, ఎరువులు సరఫరా కాకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేతలు, ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తమ్, మండల ఏవో రాథోడ్ గణేశ్, ఏఈవోలు కరుణ, వీర, వివేక్, నవతేజ్, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

బైల్ బజార్ నిలిపివేత

భైంసా, మే 27 : బక్రీద్ పండుగ సందర్భంగా నేటి నుంచి వచ్చే నెల 17వ తేది వరకు బైల్ బజార్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి పురియ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

విద్యుత్ షాక్‌తో మేకలు మృతి

సోన్, మే 27 : నిర్మల్ మండలంలోని ఎల్లారెడ్డిపేట్ గ్రామ శివారులో ని తోటలో మంగళవారం విద్యుత్ షాక్‌తో రెండు మేకలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన కాళ్ల భూమన్న మేకలు మేసేందుకు గ్రామ శివారులో తోటలోకి వెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న ఎర్తింగ్ వైర్‌కు షాక్ రావడంతో మేకలు అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

- మంత్రి సీతక్క

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ముథోల్/లోకేశ్వరం, మే, 27 : నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం ముథోల్ మండలంలోని బ్రహ్మణ్‌గావ్ గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇప్పటివరకు దాదాపు రూ.25 కోట్లతో ఎన్ఆర్ఈజీఎస్, తదితర నిధుల ద్వారా రోడ్ల నిర్మాణం జరిగినట్లు తెలిపారు. అనంతరం 13 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ అవినాష్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, లోకేశ్వరం మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన కుమ్రం భీం విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక హోమయజ్ఞం

ఎదులాపురం, మే 27: ఆదిలాబాద్ రూరల్ మండలం పొన్నారి గ్రామంలోని సంకటమోచన హనుమాన్ ఆలయంలో మేఘరాజ్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హనుమాన్ హోమయజ్ఞంతోపాటు హనుమాన్ చాలీసాలో మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమందర్ పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి భజనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మేఘరాజ్, రఘునాథ్, రాజు, అడప తిరుపతి, రాము, అఖిల్, శ్రీధర్, ప్రవీణ్, దత్తు, తదితరులు పాల్గొన్నారు.

హోమయజ్ఞ కార్యక్రమంలో పాల్గొని పూజ కార్యక్రమాలు చేస్తున్న జోగు ప్రేమేందర్

జవాన్‌కు ఘన స్వాగతం

ఆర్మీ జవాన్ సుంకరి దేవేందర్‌ను సన్మానిస్తున్న మిత్రులు

కుంటాల, మే, 27 : మండలంలోని లింబా (కే) గ్రామానికి చెందిన సుంకరి దేవేందర్ భారత సైన్యంలో డ్రాస్ సెక్టార్‌లోని లేహ్-లడఖ్ ప్రాంతంలో ప్రస్తుతం హవల్దార్‌గా సేవలందిస్తున్నారు. ఇటీవల భారత సైన్యం విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొని విజయంలో పాలుపంచుకున్నారు. సోమవారం స్వగ్రామానికి చేరుకున్న దేవేందర్‌కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. దేశం కోసం ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొనే అవకాశం నాకు రావడం గర్వంగా ఉందని దేవేందర్ తెలిపాడు.

వయోజన విద్య సర్వేను పూర్తి చేయాలి

జైనథ్, మే 27 : గ్రామాల్లో వయోజన విద్య సర్వేను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో రవీంద్రనాథ్ సూచించారు. మంగళవారం ఐకేపీ కార్యాలయంలో వీవోఏలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 14 సంవత్సరాల్లోపు, 15 సంవత్సరాల పైబడి ఉన్న నిరక్షరాస్యుల సర్వే చేసి వారిని అక్షరాస్యులుగా తీర్చే బాధ్యత వలంటీర్లకు ఉంటుందన్నారు. నిరక్షరాస్యులు, డ్రాపౌట్, ఓపెన్ స్కూల్ ద్వారా ఉన్నత చదువులు చదివించవచ్చన్నారు. సమావేశంలో ఏపీఎం భగవాండ్లు, సీసీలు నాందేవ్, గంగారాం, ఇ.వెంకట్ రెడ్డి, జి.శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి, వీవోఏలు పాల్గొన్నారు.

మోసం చేసిన ఇన్సూరెన్స్ ఏజెంట్లపై కేసు

ఎదులాపురం, మే 27: ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలో ప్రజలకు ఇన్సూరెన్స్ పేరుతో డబ్బులను కట్టించుకొని మోసం చేసిన ఇన్సూరెన్స్ ఏజెంట్‌లైన భార్యాభర్తలపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. మంగళవారం కేసు వివరాలను డీఎస్పీ వెల్లడించారు. యూనిట్ మరికంటైన్ ఇండియా ప్రై